నవతెలంగాణ
నడుస్తున్న తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | ఏప్రిల్ 01, 2024 | www.navatelangana.com

తాండ ప్రజల కోరిక మేరకు భూమి కొలతలు

నవతెలంగాణ- రాజాపూర్



తాండ ప్రజల కోరిక మేరకు భూమి కొలతలు చేయించారని బీఆర్ఎస్ పార్టీ యువ నేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి తాండ ప్రజలు అన్నారు.రాజాపూర్ మండలంలోని కొర్ర తాండ గ్రామపంచాయతీలో గల బదిలీ తండలో ప్రజల కోరిక మేరకు దాదాపుగా 6సర్వే నంబర్లలో గల మొత్తం భూమి 52 ఎకరాలకు బీఆర్ఎస్ పార్టీ యువ నేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డిని అడిగిన వెంటనే కొలతలు చేసి భాగ పరిష్కారం చేయించారు. సర్వేయర్ రాఘవేందర్ కొలతలు చేసి ఎలాంటి సమస్య లేకుండా సామరాస్యంగా పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామనికి చెందిన వడ్డె యాదయ్య కూతురు మేఘన వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయం టీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంది ంచారు. కార్యక్రమంలో నారా యణ రెడ్డి, అల్వాల శ్రీశైలం,వీరస్వామి, అవరాములు, అల్లె శ్రీశైలం,దండు రంగయ్య, వడ్డే పరుశరాములు, భారాస పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో పనులతోనే స్థానం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మన చేసే పనులే ప్రజల హృదయాల్లో స్థానం ఇస్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం యూబీ గార్డెన్ నిర్వాహకులు ఒబేదుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ అందించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రంజాన్ కిట్ ను పేదలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ధనం ఎంత సంపాదించినా సంతోషం ఉండదన్నారు. పేదవారికి, ఆర్తులకు అండగా నిలిచినప్పుడే సంతోషం ఎక్కువ అని ఆయన చెప్పారు.అందరూ రంజాన్ పండుగ ను గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఒబేదుల్లా షరీఫ్ గారు చేస్తున్న ఈ సామాజిక సేవ విలువ కట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆయన ను అభినందించకుండా ఉండలేమన్నారు. ఇలాంటి సామాజిక సేవల్లో పాల్గొనేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో చల్లా వంశీచంద్ రెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, యుబి గార్డెన్ నిర్వాహకులు చాంద్ బాయ్ , ఒబేదుల్లా షరీఫ్, హాధి , జాకీర్ హుస్సేన్, వెంకటయ్య, అజ్మత్ అలి, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

వరి ఉరి

- రైతుకు కష్టాలు ...
- చేతికి వచ్చిన పంట చేయి జారిపోవట్టే.
- పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు
- అప్పుల పాలవుతున్న రైతన్నలు



నవతెలంగాణ- బాలానగర్

ఈ సంవత్సరం 2022- 23 సంవత్సరంలో ఆశించినంత వర్షాలు కురుయకపోవటంతో చెరువులో కుంటలు అంతంత మాత్రాన్ని నిండటంతో రైతులు ఈ సంవత్సరం రబీ. సీజన్లో ఎక్కువగా వరి. మొక్కజొన్న జొన్న తదితర పంటలను సాగు చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడతో సాగు చేసిన పంటలు మండుటెండలకు ఎండిపోవడంతో ఇటీవల వరుడు గత వారం రోజుల కిందట ఉరుములు,మెరుపులతో వరి పైలరు అన్ని తెల్లపారాయి పొట్ట దశలో ఉన్న వరి ఉరుముకు మెరుముకు మొత్తం గోల తెల్లబారిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నీటిమట్టం తగ్గటంతో చేసిన పంటలు ఎండిపోతుండటంతో అది కాపాడుకోవడానికి రైతన్నలు అష్ట కష్టాలు పడుతుంటే ఆకాశం మేఘాతృతమై ఉరుము మెరుపులకు వరి చేను పొట్ట దశలు ఉండటంతో ఉరుముకు మెరుపుకు తెల్లవారిపోవడంతో గత్యంతరం లేక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని బోడ జానంపేట గ్రామానికి చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లు రాజాపూర్ వార నుండి అక్రమంగా ఇసుక రవా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం బాలానగర్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ సైదులు ఓనర్ కృష్ణయ్య బాలస్వామి డ్రైవర్ ఓనర్ శ్రీశైలం పర్వతాలు డ్రైవర్ సాయిలు ఓనర్లు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై త్రిపాఠి తెలిపారు.

అనారోగ్యంతో లింగమ్మ మృతి

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ తల్లి లింగమ్మ (80)మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. ఆదివారం మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బాలానగర్ వైస్ ఎంపీపీ వెంకటాచారి, భారస సీనియర్ నాయకులు మండల ప్రెసిడెంట్ శ్రీనివాసరావు . గుండేడు చెన్నరెడ్డి ,మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేష్, పెద్దయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ , సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్, సత్యం,మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



పని భారం ఎక్కువ..

వేతనాలు తక్కువ

విద్యుత్ శాఖలో విచిత్ర మైన పరిస్థితులు నెల కొన్నాయి. సంస్థ మనుగడ లో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల కు పని భారం ఎక్కువ వేతనాలు తక్కువగా ఉన్నాయి. కాంట్రాక్ట్ కార్మికులుగా ఉన్న 23,600 మందిని సీఎం కేసీఆర్ 2017లో పర్మనెంట్ చేస్తున్నట్లు ప్రకటించి మోసం చేశారు. ఒకే సంస్థలో ఒకే రకమైన పనులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేశారు. ఆర్టిజన్ ఉద్యోగుల పొట్ట కొట్టే విధంగా గత ప్రభుత్వం స్టాండింగ్ ఆర్డర్ పేరుతో సపరేట్ సర్వీస్ రూల్స్ ను అమలు చేసింది. దీంతో సంస్థను నమ్ముకుని ఉన్న దాదాపు 23,600 మంది ఆర్టిజన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారు.

- విద్యుత్ శాఖలో విచిత్ర పరిస్థితులు
- 23వేల మందిని పర్మినెంట్ పేరుతో మోసం చేసిన కేసీఆర్
- ఒకే సంస్థలో రెండు సర్వీస్ రూల్స్
- నలుగురు చేయాల్సిన పని ఇద్దరూ, ముగ్గురు తో చేయిస్తున్నారు
- ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆర్టిజన్ ఉద్యోగులు



విద్యుత్ సబ్ స్టేషన్

నవతెలంగాణ -కల్వకుర్తి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లలో కార్మిక చట్టాల ప్రకారం నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లు పనిచేయాల్సి ఉంది. గత ప్రభుత్వంలో విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్ ఆపరేటర్ పోస్టులు భర్తీ చేయకపోవడం కారణంగా ప్రస్తుతం నలుగురు చేయాల్సిన పనిని కొన్ని సబ్స్టేషన్లలో ఇద్దరు, మరికొన్ని సబ్ స్టేషన్లలో ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో ప్రతి సబ్ స్టేషన్ లో ఇద్దరు ఆర్టిజన్ ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 24 గంటల డ్యూటీ చొప్పున నెలలో 15 రోజులు పని చేస్తున్నారు. వేతనం మాత్రం అతి తక్కువ వస్తుందని ఆర్టిజన్ కార్మికులు వాపోతున్నారు. గత 20 సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం 30 నుంచి 35 వేలు మాత్రమే వేతనం అందుతుంది. దీంతో వేరే పని చేయలేక డబ్బులు సరిపోక ఆర్టిజన్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

సమాన పనికి సమాన వేతనం అందడం లేదు.

ఏ సంస్థలోనైనా పనిచేసే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ తెలంగాణలో విద్యుత్ సంస్థల యాజమాన్యం సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. ఒకే సంస్థలో ఒకే రకమైన పనులు చేస్తున్న ఉద్యోగులకు రెండు రకాల సర్వీస్ రూల్స్ పెట్టడమే కాకుండా సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదు. దీంతో కింది స్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంస్థల యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

సంస్థ మనుగడలో వారిదే కీలక పాత్ర

విద్యుత్ సంస్థల మనుగడలో ఆర్టిజన్ ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉన్నట్లు కార్మికులు తెలిపారు. ఎక్కడ కరెంటు వైర్ తెగిన వెంటనే స్పందించి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించడంలో వారే ముందుంటారు. విద్యుత్ సబ్ స్టేషన్ ల తోపాటు క్షేత్రస్థాయిలో ఆర్టిజన్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఏ సమస్య ఉత్పన్నమైన వెంటనే స్పందించేది వారే ఇంత కీలక స్థానంలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు మాత్రం వేతనాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనే విమర్శలు ఉన్నాయి. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో పలు సందర్భాలలో 23,000 మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేశామని చెప్పి చేతులు దులుపుకున్నాడు తప్ప వారికి పర్మనెంట్ పాలాలు అందాయా, లేదా అనే అంశాన్ని మాత్రం ఆయన పరిశీలించలేదని విమర్శలు ఉన్నాయి.

- కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో కార్మికులు


గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆర్టిజన్ ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన సందర్భంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆర్టిజన్ ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 23 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింప చేయడమే కాకుండా పదోన్నతులు, బదిలీలకు అవకాశం కల్పించాలని ఆర్టిజన్ ఉద్యోగులు కోరుతున్నారు. ఇప్పటికే పలు ఉద్యోగ సంఘాల నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

-ప్రతి సబ్ స్టేషన్‌లోనలుగురు షిఫ్ట్ ఆపరేటర్లను నియమించాలి.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లలో నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లను నియమించాలని ఆర్టిజన్ కార్మికులు కోరుతున్నారు. నలుగురు చేయాల్సిన పనిని ఇద్దరు లేదా ముగ్గురు చేయడం వల్ల పని భారం అధికమై ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక పలువురు ఆర్టిజన్ ఉద్యోగులు ఆత్మహత్యలు సైతం చేసుకున్న సంఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సబ్స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లను నియమించి పని భారం తగ్గించాలని కోరుతున్నారు.

-కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులు

విద్యుత్ సంస్థల యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తుంది అనే విమర్శలు ఉన్నాయి క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని సరిపోను నియమించకపోవడం వల్ల పని భారం అధికమై ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ సబ్ స్టేషన్లలో నలుగురు షిఫ్ట్ ఆపరేటర్ విధులు నిర్వ హిం చాలి. అందు కు విరు ద్ధంగా ఇద్దరు లేదా ముగ్గురితో విధులు నిర్వహించే విధంగా అధికారులు ఒత్తిడి తెస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారు.



క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు

నేటి నుంచి తైబజార్ రద్దు

- బలవంతపు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వీధి వ్యాపారులకు ఇచ్చిన మాట ప్రకారం తైబజార్‌ను రద్దు చేస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల చెమట ద్వారా వచ్చే ఆదాయం తో , వారి రక్త మాంసాల ద్వారా వచ్చే ఆదాయం మనకు అవసరం లేదని, ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో అధిక నిధులు తెస్తామని, సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న షాపుల అద్దెను సామరస్యంగా వసులు చేస్తామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ హస్తగతం చేసుకున్న తరువాత, కౌన్సిల్ తీర్మానం చేసి, తైబజార్ రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. వీధి వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కానుక వారు అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మహబూబ్ నగర్ చుట్టుపక్కల మండలాలైన మహబూబ్‌నగర్‌రూరల్ మండలం నవాబుపేట్, హన్వాడ మండలాలకు చెందిన చిరు చిరు తోపుడు బండ్లు వ్యాపారులకు ఇచ్చిన హామీ ప్రకారం తై బజారు రద్దు చేశామని తెలిపారు. ఇప్పటికీ నుండి ఎవరైనా వీధి వ్యాపారం నుండి బలవంతంగా తైబజారు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చూపి మహబూబ్ నగర్ లో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారిని గెలిపించాలని ప్రజలను కోరుతామని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం 75 సంవత్సరాలుగా వేచి చూశామన్నారు. ఇప్పుడు ఆ అవకాశం మనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్ల, గజ్వేల్ మాదిరిగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సిజె బెనహర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని కాంగ్రెస్ కుట్ర

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

కాలేశ్వర ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్దపల్లిలో ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని 36 గంటల దీక్షను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల లోనె వ్యవసాయ రంగాన్ని అస్థిరపరిచి రైతులను ఆగం చేసిందన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక్క ఎకరం ఎండకుండా పంటలను కాపాడితే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల ఎకరాల పంట ఎండిపోవడానికి 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని ఆయన అన్నారు. రైతుల పడుతున్న బాధలు చూడలేక రైతుల కన్నీళ్లు తుడవడానికి కేసీఆర్ బయలుదేరాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి పంట నష్టపరిహారాన్ని 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. పంజాబ్ రాష్ట్రం తో పోటీపడి పంటలు పండించిన రైతులు నేడు కరెంటు లేక మోటార్లు కాలిపోయి సాగునీరు అందక చేతికి వచ్చిన పంటను పశువులకు మేతగా వదిలేసే దుస్థితి కాంగ్రెస్ కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఫోన్ ట్యాపింగ్ అనే సృష్టిస్తు అసలు విషయాన్నీ దారి మళ్లిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రుణమాఫీ దాన్యం కొనుగోలుపై బోనస్తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడుటకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వనపర్తిలో నంది హిల్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఖిల్లా గణ పురం మండల సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి అల్లమాయపల్లి మాజీ సర్పంచ్ శేషయ్య, బిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు నరసింహులు, సీనియర్ నాయకులు, సాయిలు యాదయ్యతో పాటు వ్యాపారవేత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వి రమేష్ లు వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మాకు ఎలాంటి గౌరవం లభించలేదని కేవలం పార్టీ పదవులు అలంకార ప్రప్ర యంగానె మిగిలాయి తప్ప అధికారం చేయడానికి ఉపయోగపడలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపరంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై ఎమ్మెల్యే మెఘా రెడ్డి ,మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి ,చరణ్ రెడ్డి ,వెంకట్రావు, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జైపాల్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలో దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జెరుపేటి జైపాల్ సన్మాన వేడుకలో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మల్లురవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వడ్డెర జాతి కులస్తులందరిని గుండెల్లో పెట్టి చూసుకుంటామని ఎవరు ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని వడ్డెర కులస్తుల కులవృత్తికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తగు చర్యలు చేపడతామని మెఘా రెడ్డి అన్నారు.అనంతరం మల్లు రవి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తిరి గణేష్, రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్ బాలరాజ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కౌన్సిలర్ బ్రహ్మం సుమిత్ర యాదగిరి చీరల సత్యం లక్ష్మీరవి యాదవ్ ,విభూది నారాయణ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ ది వెంకటేష్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి, మన్నెంకొండ ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిత్య రెడ్డి పుట్టినరోజు

నవ తెలంగాణ- వనపర్తి రూరల్



ఖిల్లా గణపురం మండలం మానాజీపేట లో రవీందర్ రెడ్డి కుమారుడి పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లల చిన్నారెడ్డి ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు నరేందర్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ దేవన యాదవ్ జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి రోహిత్ మత్స్యకార కమిటీ ఉపాధ్యక్షుడు నరేందర్ అక్షయ్ రామేశ్వర్ రెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షుడు కే బాలిరెడ్డి మామిళ్ళ అనిల్ కుమార్ యాదవ్ సయ్యద్ల క్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరులో మజ్జిగ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - ఆత్మకూరు



మండల కేంద్రంలో జూనియర్ బ్యాంకు పక్కన కమిటీ లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మజ్జిగ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వివిధ పనులు నిమిత్తం అమర చింత పట్టానానికి వచ్చే ప్రజలు మజ్జిగ తాగి సేద తీరుతున్నారు. దీంతో ప్రజలు నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ - చిన్నంబావి



రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరిం చుకొని కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం కొల్లాపూర్ లోనీ ఎస్ఎం ఫంక్షన్ హాల్ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బూత్ కమిటీల ప్రతినిధులు, డివిజన్, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ విభాగాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల బ్రోచర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-వనపర్తి రూరల్

మే 1, 2 తేదీలలో వనపర్తి జిల్లాలోని శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్‌లో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల బ్రోచర్లను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ఆవిష్కరించారు.ఈ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను నేషనల్ సెలక్షన్స్, రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్, వనపర్తి జిల్లా బిగ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాల నుంచి దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని వనపర్తి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసి యేషన్ అధ్యక్షులు కరాటే శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వనపర్తికి వస్తున్నటువంటి క్రీడాకారులకు సరైన వసతులు ఏర్పాటు చేయాలని వారికి కావాల్సినటువంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎం శివకృష్ణ యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ ఎస్కే ఖైరున్, 26వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఎస్కే షఫీ ముద్దా మన్యం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేరిక



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో 8 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్, 20 వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, 7వార్డు కౌన్సిలర్ నక్క రాములు, 26 వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్ ,23వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి,తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ చంద్రకళ, 18వవార్డు కౌన్సిలర్‌సత్యమ్మ, 9వ వార్డ్ కౌన్సిలర్ భాష, వ్యాపారవేత్త శశి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలను పోర్చుకొని ప్రజలు 25వేల మెజారిటీతో గెలిపించారని,అదే తరహాలో మన పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ని 50వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మల్లురవి మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజలు అక్కడ మెజారిటీతో గెలిపించాలనిచ, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ , కౌన్సిలర్లు వెంకటేష్, విభూది నారాయణ, సత్యం , సాగర్, జయసుధ , మధు, లక్ష్మీ, రవియాదవ్ , సుమిత్ర , యాదగిరి , బ్రహ్మచారి , నాయకులు లక్కాకుల సతీష్ పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం..

- రెండు లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ -పాన్‌గల్

పానగల్ 10 ట్రాక్టర్ల పశు గ్రాసం కు నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన మండలంలోని బుసిరెడ్డిపల్లి లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన రైతు శంకరయ్య రెవెన్యూ అధికారులకు జరిగిన ఆస్తి నష్టం కోసం పాన్గల్ తహసీల్దార్ కు ఫిర్యాదులు చేశారు. రైతు ఫిర్యాదు మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆస్తి నష్టం పరిశీలించారు. దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. రైతు శంకరయ్యకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి , పశుగ్రాసం ఏర్పాటు చేయాలని రైతు సంఘం మండల నాయకులు పరశురాములు నాయకులు ,తదితరులు కోరారు.



తాగునీటికి తండ్లాట...!

- రామన్‌పాడు రిజర్వాయర్ నీటి కొరత
- 12 గ్రామాలకు నీటి కొరత ఏర్పడే అవకాశం
- ప్రస్తుతం రిజర్వాయర్లో 19 క్యూసెక్కుల నీరు
- ఐదు రోజులు కొనసాగే అవకాశం
- దినదిన గండంగా నీటి సరఫరా



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని రేచింతల ,వీర రాఘవపురం, తూపల్లి , కత్తేపల్లి ,ఆరెపల్లి, తిప్పడంపల్లి ,దేవరపల్లి, మోట్లంపల్లి ,మేడేపల్లి ,జూరాల, గ్రామాలకు నిత్యం ప్రతిరోజు నీటి సరఫరా కొరసాగుతుంది. దీంతో ప్రతిరోజుకు నీటి పరిమాణం తగ్గుతుంది. ప్రస్తుతం వేసవి తీవ్రత నీటి కొరత ఏర్పడింది. దీనిలో రిజర్వాయర్‌లోని నీరు రోజురోజుకీ తగ్గిపోవడంతో రిజర్వాయర్ పంపుసెటుకు అందనంత దూరంగా నీరు వెళ్లిపోయింది. అందుకు అధికారుల చర్యలు తీసుకొని నీటి పంపుసెట్టుకు రిజర్వాయర్లోని నీటికి సమానంగా దాదాపు 50 మీటర్ల మేర కాలువ తవ్వి నీటిని రానిచ్చి, పంప్ చేయడం జరుగుతున్నది. ఇట్టి నీరు కేవలం అయిదు రోజులల వరకే కొనసాగే అవకాశం ఉంది.. లేదంటే జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసుకోవాల్సిన పరిస్థితి. జూరాల



ప్రాజెక్టు దగ్గర కూడా 3.170 టీఎంసీ నీరు ఉండగా, దానిలో దాదాపు రెండు టీఎంసీల వరకు పూడిక ఉంటుందని అంచనా, పూడిక కేవలం 1 టీఎంసీ నీరు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. నీటి సరఫరా కొనసాగకపోతే ఇటు గ్రామాలలో తీవ్ర నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. గ్రామాలల్లో నేటిని సక్రమంగా విడుదల చేసేందుకు ప్రతిరోజు విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలి...

గ్రామాలలో ఇదివరకు ఉన్న చేతి పంపులను మరమ్మతు లు చేయించి, వాటి ద్వారా ప్రజలకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

> ఆత్మకూరు మండలంలోని దాదాపు 12 గ్రామాలకు నీరందించే రామన్ పాడ్ రిజర్వాయర్ నీటి సరఫరా వివిధ పంపుల ద్వారా నీటి సరఫరా కొనసాగుతున్నది. ప్రస్తుతం రిజర్వాయర్ నందు 19 క్యూసెక్కుల నీరు మాత్రమే ఉంది. ఐటీ రిజర్వాయర్‌లో తూర్పు భాగంలో నుంచి వనపర్తి, అచ్చంపేట, కృష్ణవేణి చక్కెర ఫ్యాక్టరీలకు నీరు పంప్ చేయబడుతుంది.

"ప్రతిరోజు నీటి సరఫరా అందించాలి"



గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా లేదు. నిరంతరంగా ప్రతిరోజు నీరందించాలి.

- బీ. గోవిందు ,మోట్లంపల్లి.

"నీటి కొరత తీర్చాలి..

మా గ్రామంలో కూడా నీటి కొరత తీవ్రంగా ఉంది. నిరంతరం నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి "

- ఇందు, ఆరేపల్లి

" బోరుకు సహకారం".

రేచింతల గ్రామంలో భగీరథ నీరు రావడం ఇబ్బందికరంగా ఉండడంతో గ్రామంలో సక్రమంగా నీరు వెల్ల నందున ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇటీవల బోరుకు సహకారం చేశారని , త్వరలోనే బోరు వేస్తామని అందుకు వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

- బీ సరోజ,రాఘవేందర్ ,మాజీ సర్పంచ్, రెచింతల.

"నిరంతర నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలి."



మా గ్రామంలో డేట్ సరఫరా సక్రమంగా లేదు. అయినా ఉండటంతో కొంతమేర నడుచు కుంటున్న ప్రతిరోజు నీటి సరఫరా కొరత ఉంది. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.

- పోలప్ప, గుంటిపల్లి

చాలీచాలని జీతం..

- పూటగడవని పరిస్థితి
- నాలుగు నెలల నుంచి జీతాలందక తీవ్ర ఇబ్బందులు
- పట్టనట్లుగా ప్రభుత్వ అధికారులు



నవతెలంగాణ - పాన్‌గల్

చాలు చాలని వేతనంతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతం రాక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని పరిశుద్ధ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 100 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. నాలుగు నెలల నుంచి తమకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొం టున్నామని పారిశుద్ధ్య కార్మికులు ఆదివారం నవ తెలంగాణతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నుంచి తమకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. 500 జనాభా గలిగిన కొత్త గ్రామ పంచాయతీలకు నిధులు రాక దాదాపు 8 నెలలు నుంచి చాలా గ్రామ పంచాయితీల కార్మికులకు నిధులు లేక పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు ఒకసారి బట్టల సబ్బులు నూనెతో పాటు తదితర వస్తువులు ఇవ్వాలన్నారు.సంవత్సరానికి రెండు జతలు దుస్తులు



ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదని వాపోయారు. రోజువారీగా 12 గంటలు పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.9500 చెల్లిస్తున్నారని, గ్రామపంచాయతీ నుంచి నిధులు లేకపోతే జీతాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతం కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు.అందులో నూతన ప్రభుత్వం ఏర్పడిన నుంచి నాలుగు మాసాల నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు.ఫలితంగా కార్మికులు అప్పులు చేసి తమ జీవనాన్ని కొన సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా తమపై దయఉంచి చేసిన పనికి సరైన వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని, పని విధానాలు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆస్పత్రి కార్మికుల వేతనాల బడ్జెట్ విడుదల: ఏఐటీయూసీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఆస్పత్రి కార్మికుల వేతనాల బడ్జెట్ విడుదల చేసినట్లు ఏఐటీయూసీ నాయకులు పీ సురేష్ తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న జిల్లా ఏరియా ఆసుపత్రులు , సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్‌వైజర్లు, కార్మికులకు చెల్లించాల్సిన అర్ధ సంవత్సర పెండింగ్ వేతనాలను ఉగాది , రంజాన్ లాంటి పర్వదినాలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు కోరారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు పలు దఫాలుగా తమ జీతాలపై ప్రస్తావన తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులతో రెండు మూడు దఫాలుగా చర్చలు జరిపారని అయినా కూడా వేతనాలను పెండింగ్లోనే ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి గాను ఈనెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో రోజుకు ఒక గంట పాటు వివిధ రూపాలలో ఆందోళనలు చేపట్టారని, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏప్రిల్ ఒకటి నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు ఇవ్వడంతో ఈ విషయాన్ని వైద్య విధాన పరిషత్ డాక్టర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కార్మికులకు రావలసిన ఐదు నెలల పెండింగ్ వేతనాల బడ్జెట్లో తక్షణమే విడుదల చేశారని ఏఐటీయూసీ నాయకులు పీ సురేష్ తెలిపారు. కార్మికుల వేతన బడ్జెట్ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని, బడ్జెట్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, వైద్య విధాన కమిషనర్ తదితర ఉన్నత అధికారులకు ఏఐటీయూసీ తరఫున తెలంగాణ ఆసుపత్రి కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇకనుంచి కాలయాపన లేకుండా సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు తక్షణం చెల్లించేటట్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకటి నుంచి నిర్వహించబోయే నిరవధిక సమ్మె విరమిస్తున్నామని కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లకుండా యథావిధిగా విధులకు హాజరుకావాలని కోరారు. వేతనాల బడ్జెట్ విడుదల పట్ల నాగర్కర్నూల్ జిల్లా పరిధిలోని లింగాల, కొల్లాపూర్ , అమ్రాబాద్ , అచ్చంపేట, ఉప్పునుతల, కల్వకుర్తి, సామాజిక ఆరోగ్య కేంద్రాల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

నిర్వహణ సౌలభ్యం కోసం విభాగాల ఏర్పాటు

- విద్యుత్ ఏఈ నరసింహ





నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో నిర్వహణ సౌలభ్యం కోసం వీధులు, ట్రాన్స్‌ఫర్ల వారీగా లైన్ మెన్లను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ ఏఈ నరసింహ పేర్కొన్నారు. భాస్కర్ రెడ్డి (లైన్‌మెన్) ఫోన్ నెంబర్: 9951600141, ప్రాంతం హైటెక్ థియేటర్ ,బీసీ కాలనీ, గర్ల్స్ హాస్టల్ ,(పాంతాలు.., మోయిజ (లైన్మెన్) సెల్ నెంబర్. 9985423233, ప్రాంతం అష్టలక్ష్మి టెంపుల్, వెంకటేశ్వర రైస్ మిల్, ఎమ్మార్వో ఆఫీస్, గెస్ట్ హౌస్, జాతర మైదానం, నేతాజీ నగర్, కొత్తకోట రోడ్డు, నవీన్(లైన్‌మెన్) సెల్ నెంబర్: 8919677978 ,(పాంతం. చేపల మార్కెట్ , మెగా హోటల్, పాత గ్రామపంచాయతీ ,బాల కిష్టమ్మనగర్, భాస్కర్ గౌడ్ (లైన్ మెన్)సెల్ నెంబర్, 9440136983, ప్రాంతం : ప్రభుత్వ ఆసుపత్రి, సంత బజారు, వెంకటేశ్వర నగర్, శివాజీ (లైన్‌మెన్) సెల్ నెంబర్, 8897978472, ప్రాంతం: పోలీస్ స్టేషన్ ,సున్నం బట్టి, ఆర్కే కాలనీ, శివాజీ నగర్, పాత కరెంట్ ఆఫీస్, పాత విశ్వభారతి హైస్కూల్,కోర్టు.ప్రవీణ్,(లైన్‌మెన్) సెల్ నెంబర్: 9618171216, ప్రాంతం: బీజేపీ క్యాంపు, ఇంద్రనగర్, రాఘవేంద్ర రైస్ మిల్, భార్గవి నగర్ ,ఎస్సీ కాలనీ మొదలగు ప్రాంతాలలో ట్రాన్స్ఫర్ల వారీగా లైన్‌మెన్ ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ వినియోగదారులు తమ మీటర్ల మార్పు, తదితర వివరాలను లైన్‌మెన్‌లను సంప్రదించాలని కోరారు. అలాగే పట్టణంలో స్తంభాలకు నెంబర్లు కూడా వేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూర్ ,అమరచింత మండల కేంద్రాలలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆత్మకూరు పట్టణంలో బీసీ కాలనీ నందు గల చర్చి లో జరిగిన ఈస్టర్ పండుగలో పాస్టర్ రెవరెండ్ జెర్మియా క్రైస్తవ సోదరులకు బైబిల్ సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు పునరుద్ధరణ దినంగా పేర్కొంటారని, ఈ సందర్భంగా ఏసుప్రభును ఆరాధించారు. అమర్చిత మండల కేంద్రంలోని ఎంపీ సత్య నందు ఈస్టర్ పండగ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ హ్యాపీ పాల్ దైవ సందేశాన్ని వినిపించారు, ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు లూథరు,లెనిన్ రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో జరిగిన ఈస్టర్ పండుగ నందు నజరేతు సంఘం చర్చి నందు పాస్టర్ ఎన్ నరేష్ దైవ సందేశాన్ని వినిపించారు. ఇటి కార్యక్రమంలో చర్చ పెద్దలు సి ఆశీర్వాదం,సి బాలస్వామి, సి.రాజు, పెద్దమన్నెం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని కల్వరి టౌన్ చర్చ్ నందు ఆదివారం ఈశ్వర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు చర్చి సంఘస్తులు అందరూ వేకువజామున



లెచిన వీధులలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ స్టీవెన్ ప్రకాష్ సెక్రటరీ గంధం ప్రసాద్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే నాడు ఏసుక్రీస్తు సిలువలో మరణించాడని తిరిగి ఆయన ఆదివారం లేచాడని ఆయన మన పాపముల నిమిత్తం ఆ కలవరి సిలువలో మరణించాడని తెలిపారు. మనకు రావలసినటువంటి శిక్షలు ఆయన భరించి మన కొరకు ప్రాణ త్యాగం చేశాడని పెర్కోన్నారు.కాబట్టి ఈ లోకంలో నివసిస్తున్న మనం కూడా ఏలాంటి తప్పులు చేయకుండా ఆయన మార్గంలో నడిచినట యితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు కేశవులు యాకోబు, వేదాంత్, జాన్ మార్క్, బాల గోవిందు ,రేణుక, రజిని ,దీపిక, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ శూన్యం

- స్పెషల్ ఆఫీసర్లు ఉన్నట లేనట్టా..?

నవ తెలంగాణ- వంగూరు

గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ శూన్యం అని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం అయిపోయిన నాటి నుండి నేటి వరకు కూడా గ్రామాలకు సందర్శించని స్పెషల్ ఆఫీసర్లు ఉన్నారని మాజీ సర్పంచులు తెలియజేస్తున్నారు. ఉమ్మాపూర్, పోల్కంపల్లి, సర్వారెడ్డిపల్లి, నిజాంబాద్, కోనేటి పూర్, చాకలి గుడిసలు, రంగాపూర్ తండా గ్రామాలను సందర్శించిన పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిమ్మకి నీరెత్తినట్లుగా కొందరు స్పెషల్ ఆఫీసర్లు చుట్టం చూపు వలె వచ్చి పోతున్నారే తప్ప, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గతంలో సర్పంచులు ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం లో ముందు ఉండేవారని, స్పెషల్ ఆఫీసర్లు వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యలు పేరుకుపోయాయని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

వేదాంతం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

- పార్టీ మారెందుకే ఈ వ్యాఖ్యలు అంటున్న నాయకులు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వేదాంతం మాట్లాడుతున్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ వీడి బీజేపీలో చేరేందుకే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సోషల్ మీడియాలో జైపాల్ యాదవ్ ఆయన సందేశాన్ని పోస్ట్ చేశారు. ఆ పోస్టు సారాంశం ఈ విధంగా ఉంది. రామరాజ్యాన్ని నేను కోరుకుంటున్నాను. పాలకులు పారదర్శకంగా పాలన సాగించాలి. ప్రజాస్వామికంగా, అన్యాయంగా, అవినీతి అక్రమాలతో ఇష్ట రాజ్యాంగ పాలన సాగించకూడదు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సూక్తితో ముందుకు సాగాలి. రాజకీయం అంటే దోపిడీ కాదు, వ్యాపారం కాదు దేవుడిచ్చిన వరం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేయాలి. స్వచ్ఛందంగా రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి పరుస్తూ కంటికి రెప్పలా కన్నబిడ్డల మాదిరిగా కాపాడుతూ కుల మతాలకు అతీతంగా అందరు మెచ్చే విధంగా పారణ సాగించాలి. కేవలం తమ స్వార్థం కోసం కుట్రలు కుతంత్రాలతో ప్రజల సంపదను కొల్లగొట్టి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కుటుంబ సభ్యుల కొరకు లేదా తమ సామాజిక వర్గం సభ్యులకు అధికారాన్ని అంటగట్టి రాష్ట్రానికి దేశానికి ద్రోహం చేసే వారికి ఏదో ఒక సమయంలో తగిన శాస్త్రి జరుగుతుంది. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు స్వాగతించాలి. అందరూ సహకరించాలంటూ ఆయన సారాంశాన్ని ముగించారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న జైపాల్ యాదవ్‌కు పైన పేర్కొన్న ఏ ఒక్క అంశం గుర్తుకు రాలేదు. ఎమ్మెల్యే పదవి పోయిన మూడు నెలల తర్వాత ప్రజాస్వామ్యం అవినీతి అక్రమాలు కుటుంబ పాలన వంటి అంశాలు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇంతకు ఆయన పార్టీ మారాలని అంశం నేరుగా చెప్పకుండా దొంగ తిరుగుడు విధంగా చెప్పారని అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు.

సత్యసాయి ఉచిత చలివేంద్రం ప్రారంభం



కందనూలు : వేసవిలో ప్రయాణికుల దాహం తీర్చుటకు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సూచించిన విధంగా నాగర్‌కర్నూల్ శ్రీ సత్యసాయి సేవా సమితి, శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. సత్యసాయి సేవాసమితి కన్వీనర్ హాకిం విశ్వప్రసాద్ మాట్లాడుతూ గత 45ఏళ్ళ గా నాగర్‌కర్నూల్‌లో వేసవిలో నీటిసరఫరా సత్యసాయి సేవా సమితి ప్రత్యేకంగా ఉచిత సేవ నిర్వహిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోని 9 జోన్లవారు ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు ఉచితంగా ఆర్టీసీ బస్టాండ్‌లో చల్లని మినరల్ వాటర్‌ను ప్రయాణికులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నేటి నుండి 3 నెలల పాటు చలివేంద్ర నీటి పంపిణీ సేవలు ఉంటాయన్నారు. స్వామివారిని కొలుస్తూ అనంతరం చల్లని కుండలలో ఉంచిన మినరల్ నీటిని గ్లాసులతో ప్రయాణికులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ ఎలిమే ఈశ్వరయ్య, వి.బాలకృష్ణ, గంధం స్వామి, శ్రీరాములు, పాండురంగారెడ్డి, వెంకట్ శెట్టి, లక్ష్మణ్, మన్యపురెడ్డి, సాయిబాబా, బాలరాజ్, శారద, వెంకట్ రావు, రవి కుమార్, విజయ భాస్కర్, అరుణ, లలిత, సువర్ణ, సాయి సేవల ఇన్చార్జులు, సత్యసాయి భక్తులు, బాలవికాస్ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

బీఎంఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఆర్ఐ బల్మూరు మండల పరిధిలో తుమ్మంపేట స్టేజి దగ్గర జినుకుంటా కనకాల మైసమ్మ తల్లి దేవస్థానం సమీపంలో నిర్మించిన నూతన బీఎంఆర్ గార్డెన్, ఫంక్షన్ హాల్‌ని డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ మండల జడ్పీటీసీ సీబీఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, ఉప్పరిపల్లి గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండాల్లో ఎక్సైజ్ శాఖ దాడులు

- భారీగా నాటుసారా, బెల్లం ఊటలు ధ్వంసం
- ఎక్సైజ్‌శాఖ అధికారిణి గాయత్రి

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారి కమలాసన్ రెడ్డి డైరెక్టర్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆదివారం డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ గాయత్రి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో గల దేవదారికుంట తండా, కట్లబండ తండాలలో గల నాటుసారా తయారీ స్థావరలపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 1200 లీటర్లు బెల్లం పానకం పారపోసినట్లు, 24 లీటర్లు నాటు సారాయి, 20కేజీల పటిక స్వాధీనం చేసుకొని నాలుగు కేసులు నమోదు చేయడంతో పాటు ఇద్దరు మహిళా నేరస్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఇట్టి దాడులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ బాలకృష్ణా రెడ్డి, తెల్కపల్లి సీఐ రమణయ్య, డీటీఎఫ్‌సీఐ కళ్యాణ్, కల్వకుర్తి సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సైలు అరుణ, సృజన్, సిబ్బంది పాల్గొన్నారు.



రుణాలను సకాలంలో చెల్లించాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన రుణాలను ప్రజలు సకాలంలో చెల్లించాలని ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ కేంద్రంలో ఆదివారం మహిళా సంఘాల సభ్యులు, పలువురు రైతులు బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ పారుక్ పాషలను ఘనంగా సన్మానించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు రుణ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించడం వల్ల వడ్డీ తగ్గడంతో పాటు ఎక్కువ రుణాలను పొంది ఆర్థికంగా ఎదుగవచ్చన్నారు. అంతేకాకుండా తమ అవసరాలను ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సిన అవసరం లేదన్నారు. క్రమం తప్పకుండా రుణాలను చెల్లించే రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు బ్యాంక్ల ద్వారా రుణ మంజూరు పొందవచ్చన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఎన్నో పథకాల ఫలాలు పొందాలంటే బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మానస, అశోక్, జమీల్, వివోఏల మండల అధ్యక్షుడు వెంకట్రాములు, శుభాకర్, అంజనేయులు, స్వామి, మహిళా సంఘాల సభ్యులు జయమ్మ అనసూయ, తదితరులు ఉన్నారు.

3 నుంచి పదో తరగతి మూల్యాంకనం

- డీఈఓ డాక్టర్ ఎం.గోవిందరాజులు

నవతెలంగాణ- కందనూలు

మూల్యాంకనం చేయనున్న వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల నిష్ణాతులైన సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు రాసిన పబ్లిక్ పరీక్షల పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభం కానుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో చేసిన ఏర్పాట్లు, కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందులకు కేటాయించిన వసతులు, నిబంధనలు తదితర వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజులు ఆదివారం వెల్లడించారు. పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు విద్యాశాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంది. విద్యార్థుల సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని ఈనెల 3 నుంచి ప్రారంభించనుంది. దీనికి సంబంధించిన మూల్యాంకనం నాగర్‌కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్స్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు సుమారు 1 లక్షల 53 వేల 753



పేపర్లు మూల్యాంకనానికి రానున్నాయి. దీని కోసం వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నుండి 765 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో మూల్యాంకనం నిర్వహించే అసిస్టెంట్ ఎగ్జామినర్లతో పాటు వాటిని పరిశీలించడానికి చీఫ్ ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు క్యాంపు ఆఫీసర్‌గా, ప్రభుత్వం పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లుగా వ్యవహరించనున్నారు. మరో 7 మంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లుగా ఉంటారు.

ముగ్గురు ఏఈలకు ఒక సీఈ, స్పెషల్ అసిస్టెంట్..

విద్యార్థుల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయడానికి ముగ్గురు చొప్పున అసిస్టెంట్ ఎగ్జామినర్లను (ఏఈ) ఒక బృందంగా ఏర్పాటు చేస్తున్నారు. ముగ్గురు ఏఈలకు ఒక చీఫ్ ఎగ్జామినర్(సీఈ)తో పాటు ఒక స్పెషల్ అసిస్టెంట్ ఉంటారు. ఒక్కొక్క ఏఈ రోజుకు 40 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఏఈలు మూల్యాంకనం చేసి పత్రాలను సీఈలు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. విద్యార్థులు రాసిన సమాధానాలను పరిశీలించి వేసిన మార్కులను నిశిత పరిశీలన చేస్తారు. అదే విధంగా జవాబు పత్రాల్లో ఏఈలు వేసిన మార్కులను కూడి టోటల్ మార్కులను వేసే విధులను స్పెషల్ అసిస్టెంట్లు నిర్వహిస్తారు. ఈ విధంగా ఒక బృందం రోజుకు 120 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులు వేయడంతో పాటు వేసిన మార్కులు సరిగా ఉన్నవి, లేనివి క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. క్యాంపు అధికారికి సహాయకులుగా సహాయ క్యాంపు అధికారులను నియమించారు. సీనియర్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు మూల్యాంకన విధుల్లో సీఈ, ఏఈ, స్పెషల్ అసిసెంట్లుగా ఉంటారు.

765 మంది టీచర్ల నియామకం..

రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జిల్లాకి వచ్చిన 1,53,753 పేపర్లలో స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో లాంగ్వేజ్ పేపర్లు, సబ్జెక్టుల పేపర్లు మూల్యాంకనం చేయనున్నారు. దీని కోసం 609 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో చీఫ్ ఎగ్జామినర్లుగా వంద మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా 609 మంది, స్పెషల్ అసిస్టెంట్లుగా 142 మంది, క్యాంప్ స్టాఫ్‌గా 14 మంది ఇలా మొత్తం 765 మంది విధులు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం చేయనున్నారు. విధులకు హాజరయ్యే సిబ్బందికి ఇప్పటికు బార్ కోడ్, ఇతర వాటిపై శిక్షణ ఇచ్చారు. వారికి కావాల్సిన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వ పరీక్షల విభాగం కల్పించనుంది.

పక్కాగా నిబంధనల అమలు..

పదో తరగతి మూల్యాంకనంలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. మూల్యాంకనం పూర్తయ్యే వరకు అటు వైపు ఇతరులు రాకుండా ఆంక్షలు విధిస్తున్నారు. పోలీసు బందోబస్తుతో విధుల్లో పాల్గొనే సిబ్బంది సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వెంట తీసుకెళ్లరాదనే నిబంధన పెట్టనున్నారు. టీచర్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు మూల్యాంకన కేంద్రంలో ఉండాల్సి ఉంది. వారికి అవసరమైన వసతులు కల్పించారు.

పటిష్ట ఏర్పాట్లు పూర్తి..



పదో తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం ఈ నెల 3 నుంచి నిర్వహించనున్నాం. దీనికి పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. మూల్యాంకన విధులకు హాజరయ్యే సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. తాగునీరు, గదుల్లో లైటింగ్, ఫ్యాన్లు, టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కనుక సిబ్బంది మార్కులు వేసే విషయంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు అన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

– డాక్టర్ ఎం.గోవిందరాజులు, డీఈఓ

కేజీబీవీ నిర్మాణం పూర్తయ్యేనా..!

- ఏళ్లు గడుస్తున్న పూర్తికాని వైనం
- అద్దె భవనంలో అవస్తలు పడుతున్న విద్యార్థులు

నవతెలంగాణ - ఊరుకొండ



అధికారుల అలసత్వం.. ప్రజా ప్రతినిధుల పట్టింపు లేని ధోరణి.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఊరుకొండ కస్తూర్బా గాంధీ పాఠశాల భవన నిర్మాణం ఏళ్ల తరబడి స్లాబ్ కే పరిమితమైంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక నూతన మండలంగా ఏర్పాటు చేసిన ఊరుకొండ మండల కేంద్రంలో రూ.3.50 కోట్లతో కస్తూర్బా పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఊరుకొండ నూతన మండలంలో సరైన వసతులు లేకపోవడంతో రెండు వందలకు పైగా ఉన్న విద్యార్థులతో ఊరుకొండ కస్తూర్బా పాఠశాలను కల్వకుర్తి పట్టణంలోని ఓ అద్దె భవనంలో అరకొర వసతుల నడుమ కొనసాగిస్తున్నారు. ఊరుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో కస్తూర్బా నిర్మాణానికి స్థల పరిశీలన చేసి 2019 ఫిబ్రవరి 9న అప్పటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణ పనులు చేపట్టి ఆరు సంవత్సరాలు కావస్తున్న.. స్లాబ్ వరకే పరిమితమై నిర్మాణ పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు ఉన్నప్పటికీ.. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కొనసాగుతున్నాయి. అద్దె భవనంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు సరైన వసతులు లేక నానా అవస్థలు పడుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం చూసిచూనట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాల భవన నిర్మాణం గూర్చి సంబంధిత శాఖ ఏఈని వివరణ కోరగా.. పలుమార్లు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశామని.. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కస్తూర్బా గాంధీ పాఠశాల భవన నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దాహం తీర్చండి..

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ చివరస్తలో తాగునీటి చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు దాహం తీస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు దాదాపుగా 20 కిలోమీటర్ల దూరం నుంచి ప్రభుత్వ కార్యాలయ నిమిత్తం ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, అగ్రికల్చర్ ఆఫీసర్, పంచాయతీ రాజ్, మీసేవ కార్యాలయాలకు, ప్రభుత్వ ఆస్పత్రికి, పోలీస్ స్టేషన్ ఆఫీస్‌కు ఉపశమనం జరుగుతుంది. మారుమూల గ్రామాల నుంచి ప్రతిరోజు వందలాది మంది వస్తుంటారు. వచ్చే పనులు సకాలంలో పూర్తికాక ప్రభుత్వ అధికారుల కొరతతో ప్రజలు ఆఫీసు ముందల పడికాపులు కాస్తుంటారు. కాబట్టి వేసవికాలంలో అత్యధిక ఉష్ణోగ్రత ఉండటం వలన మండుటెండలకు వచ్చే ప్రజలకు మండల కేంద్రంలో, బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తే చాలామందికి దాహం తీర్చిన వాళ్ళం అవుతామని ప్రజలు కోరుకుంటున్నారు. కావున చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛంద సంస్థల లాంటి దాతలు ముందుకు వచ్చి చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఉపశమనం కలుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

దాతలు ముందుకు రావాలి..



చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలి. సుమారు 20 కిలో మీటర్ల దూరం నుంచి మండలానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. కావున వారి దాహం తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎండలను దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతితులు, అధికారులు, ముందుకొచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులకు అందుబాటులో ఉంచాలి.

– లేట్ల వెంకట్, జిల్లా దళిత నాయకులు, గుడ్లనర్వ గ్రామం



ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బిజినేపల్లి : మండల పరిధిలోని గంగారంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గంగారంలో రైతు వేదికలో లక్ష్మీ స్త్రీ పిల్లల ఆస్పత్రి నాగర్‌కర్నూల్ వారి చేత డాక్టర్ కె.ఉదయ్‌కుమార్, డాక్టర్ కందూరి శ్రావణి ఇరువురు డాక్టర్లు ఉచితంగా చిన్నపిల్లలకు, స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రిలో అధిక మొత్తంలో డబ్బులు చెల్లించలేక తమ ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తూ నానా రోగాల బారిన పడుతున్నారని ఆలోచనలతో ఈ ఏడాది నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్‌లో నూతనంగా స్థాపించిన లక్ష్మీ స్త్రీ అనే ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఒకే ఒక దృక్పథంతో మానవసేవయే మాధవసేవ అని నమ్మకంతో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో ఎన్నో సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఆస్పత్రిలో ప్రారంభించామన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత సామాన్య ప్రజలు సైతం సునాయాసంగా చెల్లించే రుసుముతో వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఉచిత శిబిరం ప్రతి ఆదివారం ఒక గ్రామాన్ని ఎంచుకొని అక్కడే క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం లక్ష్మీ స్త్రీ ఆస్పత్రి డాక్టర్లు చేస్తున్న సేవేనని స్వయంగా వారే గ్రామాల్లోకి వచ్చి ఒక రూపాయి ఆశించకుండా పేద ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేడు నిర్వహించిన ఉచిత సేవా శిబిరంలో దాదాపు 200 మంది ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు పొందారని ఇంత గొప్ప కార్యక్రమం గంగారంలో నిర్వహించిన డాక్టర్లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది శివ, మధు, సమ్రీన్, జంగిటి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్/కందనూలు


జిల్లా కేంద్రంలోని ఎంబి.చర్చ్‌లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 5గంటల సమయంలో ప్రభువైన ఏసుక్రీస్తు పునరుద్ధానంను పురస్కరించుకుని ఎంబి.చర్చి సమీపంలోని గుట్టమీద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన బైబిల్ క్విజ్‌లోని విజేతలకు అడ్వకేట్ శ్రీకర్‌బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చర్చ్ వైస్ చైర్మన్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎంబి ఫీల్డ్ చైర్మన్ రెవరెండ్. కె.వి.పురుషోత్తం, బీఎస్.పురుషోత్తంలను శాలువాతో సన్మానించారు. అనంతరం ఈస్టర్ పండుగకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి మాట్లాడుతూ తనకు నాగర్‌కర్నూల్ చర్చితో ఎన్నో ఏళ్ల నుండి అనుబంధం ఉందని, ఈ చర్చ్ స్వాతంత్రం రాక ముందు నిర్మాణం జరిగిందన్నారు. ఈ చర్చి ద్వారా ఎంతో మంది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నిండాయని, ఎంతోమంది పేదల ఆకలి, దప్పికలు తీరే విధంగా ఇక్కడి నుండే ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెవరెండ్ పాస్టర్ భాస్కర్, సంఘ పెద్దలు ఏలియా, నతనియల్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లి : దేవుని రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువు శిలువ వేసిన తర్వాత తిరిగి మళ్లీ మూడు రోజుల అనంతరం లోక కళ్యాణం కోసమే తిరిగి ప్రజలను రక్షించడానికి తిరిగి వచ్చిన ఆదివానం ఎంతో శుభదినమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా బిజినపల్లి చర్చిలో వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలో వివిధ గ్రామాలలో ఆదివారం ఈస్టర్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మండలంలో వివిధ గ్రామాలలో చర్చిలలో ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని గుర్తు చేస్తూ పాటలు పాడారు. మండల కేంద్రంలోని హోలీషాలేం చర్చిలో పాస్టర్ నవీన్ కుమార్ భక్తులకు సందేశం అందించారు.

ఊరుకొండ : ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరిమణులకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆదివారం ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.





ముంపు భూములపై చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ- పెంట్లవెల్లి

దేశానికి తలమానికమైన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్షలాది ఎకరాలు ముంపుకు గురికాగా వేలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి నిశ్చయ స్థితిలో ఉన్నారు. దేశంలో వెలుగు నింపడం కోసం తమ సర్వస్వాని త్యాగం చేసిన నిర్వాసిత రైతులకు న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పురావస్తు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన హామీతో రైతులకు ఆశలు చిగురుస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురైన భూములను పేద రైతులకు పంచుతామని ఈనెల 25న మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారికంగా ప్రకటించడంతో రైతులకు ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్నాళ్లకు సాగు చేసుకోవడానికి కొంత భూమి దొరుకుతుందని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 1999 నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగుతూ అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పాటు ప్రస్తుత అధికార కాంగ్రెస్‌లో మంత్రిగా ఉన్న జూపల్లి పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో ప్రకటించిన విధంగా అమలు చేయాలని నిర్వసితా రైతులు కోరుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1980లో నిర్మాణం చేసిన శ్రీశైలం ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాలో వనపర్తి, అలంపూర్, కొల్లాపూర్ నియోజకవర్గాలలో 65 గ్రామాలు 12వేల కుటుంబాలు, 1.10 లక్షలు ఎకరాలు ముంపుకు గురయ్యాయి. చాలా గ్రామాలు ఆనవాళ్లు లేకుండా భూగర్భంలో కలిసిపోయాయి కొంత మంది ప్రజలు సర్వము వదులుకొని ఎగువ ప్రాంతాలకు చేరుకుని అక్కడ తమ యొక్క జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఉన్న భూమి ముంపుకు గురి కావడంతో రైతులు భూమి లేక చేపల వేట, కూలి పని చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ముంపుల గురైన భూములు వేసవి కాలంలో తేలడంతో సాగు చేసుకోవాలని సాధారణ రైతులు వెళ్తే స్థానికంగా ఉండే బీఆర్ఎస్‌లోని కొంతమంది నాయకులు రాజకీయ అండతో కొందరు నేతలు, పెట్టుబడిదారులు నిర్వాసిత రైతులను రాణించేవారు కాదు. జలాలు చేరినప్పుడు చేపల వేట, పంటల సాగు అక్రమంగా మట్టి తరలింపుతో కొందరు నాయకులు మాత్రమే బాగుపడుతున్నారు. దర్గాలకు, దేవుని మన్యం లాంటి భూములను నాయకులు ఉంచుకొని నిర్వాసిత రైతులను రానివ్వడం లేదు. గతంలో ప్రాజెక్టులో భాగంగా ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం అందించిన ప్రస్తుతం ఆ భూముల విలువ మూడు నాలుగు లక్షలుగా సాగుతుంది. ఆ భూములను పేద కుటుంబాలకు పార్టీల పరంగా చూడకుండా రెండు నుండి మూడు ఎకరాల చొప్పున పంచి పెడతామని మంత్రి జూపల్లి ఇచ్చిన హామీ వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట-గద్వాల

సోమవారం | ఏప్రిల్ 1, 2024 | www.navatelangana.com

గృహప్రవేశ వేడుకల్లో.. ఎమ్మెల్యే



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సంగంబండ గ్రామంలో బి కే ఆర్ ఫౌండర్ బాల కృష్ణారెడ్డి నూతన గృహ ప్రవేశానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు హాజ రయ్యారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ ,కాంగ్రెస్ నాయకులు కట్టసురేష్, రవి కుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, కావాలి తాయప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐదు మండలాలకు ఒకే ఎంఈఓ

- దాదాపు 11 నెలల నుంచి ఇదే పరిస్థితి
- పాఠశాలల పర్యవేక్షణ అంతంత మాత్రమే

ఊట్కూర్ : విద్యాశాఖలో ప్రతి మండలానికి ఒక ఎంఈఓ ఉండి మండలంలోని పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ .. సూచనలు, సలహాలు ఇస్తూ పర్యవేక్షించాల్సి ఉంది. కానీ దాదాపు 11 నెల నెల నుంచి 5 మండలాలకు ఒక ఎంఈఓ ఉన్నారు. మాగనూరు , కృష్ణ , మక్తల్ , నర్వ మండలాలకు ఉట్కూర్ ఎంఈఓనే ఇన్చార్జిగా ఉన్నారంటే పరిస్థితి ఎ లా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆయా మండలాలకు ఎంఈఓ లేక ఇన్‌చార్జి పాలన కొనసాగుతుంది. దీంతో ఆయా మండలాల్లో పాఠశాలల పర్యవేక్షణ అంతంత మాత్రమేనని ఆయా మండలాలు ప్రజలు పేర్కొంటున్నారు. ఆయా మండలాలకు ఎం ఈ ఓలు ఉంటే పాఠశాలల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికైనా పూర్తిస్థాయిలో ఎంఈఓ ల పోస్టులను భర్తీ చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సదువులు సాగేదెలా..?

- ఖాళీగా 44 ఉపాధ్యాయ పోస్టులు
- పలు పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడితో కొనసాగిస్తున్న వైనం

ఊట్కూర్ : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతుల మధ్య పాఠశాలలు కొన సాగిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో చదువులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడిందని విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని సంవత్స రాల నుంచి ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల చదువుల్లో వెనుకబడే పరిస్థితి నెలకొంది. దీనికితోడు పాఠశాలల్లో అరకొర వసతులతో చదువులు కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది. సబ్జెక్ట్‌కు సంబంధించిన ఉపాధ్యాయులను పూర్తిస్థాయి నియమించకపోవడంతో చదువులో కొంత ఇబ్బంది ఏర్పడే అవకాశాలు లేకపోలేదని విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనా ర్టీలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రైవే ట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులు కొనసాగించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రారంభించింది. అయిన పుటికీ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోవడంతో విద్యార్థులు చదువుల్లో వెనుకబడే అవకాశాలు లేకపోలేదని విద్యావంతులు పేర్కొం టున్నారు. మండలంలో 46 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా



యి. దాదాపు 6,543 మంది విద్యార్థులు చదువులను కొనసాగిస్తున్నారు. 228 మంది ఉపాధ్యాయులు పోస్టులు ఉండగా 184 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు . నాగిరెడ్డిపల్లి , సమస్త పూర్ , లక్ష్మీ పల్లి , ఎ ర్గడ్ పల్లి , తిమ్మారెడ్డిపల్లి తండా , బాపూర్ , గార్లపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడితో పాఠశాలలను కొనసాగుతున్నట్లు సమాచారం.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 44 ఉపాధ్యాయుల పోస్టు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులే అదనంగా సబ్జెక్టులు బోధించే పరిస్థితి లేకపోలేదని పలువురు వాపోతున్నారు. సంవత్సరాల తరబడి ఉపాధ్యాయుల పోస్టు ఖాళీగా ఉండడంతో చదువులు సాగేదెలా.. అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు , విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పోస్టుల విషయమై..ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం..



మండలంలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీ విషయం సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకుని వెళ్లాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే నియమించే అవకాశం ఉంది.

\- వెంకటయ్య ,ఎంఈఓ

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐటీయూసీ అనుబంధ సంఘం నాయకులు పీ. వెంకటేష్



ధన్వాడ : హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘం నాయకులు పీ. వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో హమాలీ సంఘం అధ్యక్ష , కార్యదర్శుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల లోడింగ్ , అన్లోడింగ్ కార్మికులు అనేక సంవత్సరాలు పాటు పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం దయ చూపడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలీ కార్మికులు మృతి చెందుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికులకు ప్రభుత్వపరంగా గుర్తింపు కార్డులు , ఈఎస్ఐ, పీఎఫ్‌లపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్మికులకు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేయాలని కోరారు. మృతి చెందిన హమాలీ కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వపరంగా డబుల్ బెడ్రూం, పింఛన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పనిచేసే సమయంలో మద్యం సేవించకుండా హమాలీ కార్మికులు పని చేయాలని సూచించారు. ధన్వాడ గ్రామ హమాలీ సంఘం అధ్యక్షుడిగా ఎస్ భానుచందర్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా నీలి కథలప్ప ఉపాధ్యక్షులుగా బాలస్వామి, సహాయ కార్యదర్శిగా బాల నరసింహులు, కోశాధికారిగా రాము , కమిటీ సభ్యులుగా గోపి, గోవర్దన్, కురుమయ్య ,నీలి మల్లేష్ ,గోవిందు, కొల్లంపల్లి ఆంజనేయులు, సూరి , నీలి, నరసింహులు తదితరులను ఎన్నుకున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

- టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్



ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి, ఎడవల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారి మధ్యలో గోతికి మరమ్మతులు చేపట్టాలని టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ కోరారు. పులిమామిడి, ఎడవల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారి మధ్యలో రైల్వే ట్రాక్ కు దగ్గరలో గతంలో రైల్వే ట్రాక్ నిర్మాణానికై గుత్తేదారులు పెద్ద గోతిని తవ్వారని ప్రస్తుతం ఆ గోతి అలాగే ఉండడంతో వాహనదారులకు, మూగ జీవాలకు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి దాపురించిందని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రహదారిని ఆనుకొని గోతి ఉండడంతో వర్షాకాలంలో వచ్చిన నీరు ఆ గోతిలో చేరితే నిండుకుండలా ఉంటుందని , గోతికి, రహదారికి మధ్య ప్రహరీ లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రమాదాలు సంభవించక ముందే ఆ ప్రదేశాన్ని గుర్తించి మరమ్మతులు చేపట్టి ప్రహరీ నిర్మించి ప్రజల ప్రాణాలు, మూగజీవుల ప్రాణాలు కాపాడాలని కోరారు.

అన్నదానం

గట్టు : మండల కేంద్రంలోని (సాయిబాబా రైస్ మిల్ వద్ద యజమాని కే.పి అంబుసా ఆదివారం అన్నదానం చేశారు. శ్రీశైలం పాదయాత్ర కర్ణాటక నుంచి బీజాపూర్ జిల్లా సిద్ధేశ్వర కమిటీ, నీలకంఠేశ్వర కమిటీకి ప్రతి సంవ త్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 23 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు..

ఊరుకొండ : మండలకేంద్రంతో పాటు ఊరుకొండ పేట, జకినాలపల్లి, జగబోయినపల్లి, రేవల్లి, రాచాలపల్లి తదితర గ్రామాలలో క్రైస్తవసోదరులు ఈస్టర్ పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ పీ.కృపయ్య మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు పునరుత్థానం పొందిన రోజు ఈస్టర్ పండుగని.. క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పరిశుద్ధ ఆత్మతో జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులందరూ భజనలు, కీర్తనలు పాడతూ.. ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు దేవయ్య. ఇశ్రాయిల్, యాదయ్య, జగదీష్, ప్రసాద్, ఏసోపు, ప్రమోద్ కుమార్, భాస్కర్, గోపాల్, రాజు, తేజ, ప్రవీణ్, క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో.. వ్యక్తికి తీవ్ర గాయాలు

క్రిష్ణా : ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తిని ట్రావెల్స్ మినీ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణా మండలం గుడెబల్లూర్ గ్రామ ఖైరోడ్ వద్ద జాతీయ రహదారి 167పై ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. గుడెబల్లూర్ గ్రామానికి చెందిన కొలిమి వెంకటేష్ ఖైరోడ్ నుంచి బైక్ పై గ్రామానికి వెళుతున్న సమయంలో అతి వేగంతో ఉన్న మినీ ట్రావెల్స్ బస్ వెనుక భాగం నుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెం టనే అక్కడున్న స్థానికులు ఆయన్ను చికిత్స నిమిత్తం రాయచూర్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

జోగులాంబ గద్వాల : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, అనేక సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని వట్టి మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలు దేవునికే తెలుసు ప్రజలు, రైతుల పరిస్థితి చాలా దీనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన కరెంటు, నీళ్లు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని ఎంపీగా గెలిపించి నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ 60 ఏళ్ల లో కాంగ్రెస్ పార్టీతో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పదేళ్లలో కేసీఆర్ పాలనలో సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ 100 రోజులు ఆరు గ్యారెంటీలు ఏ మాత్రం అమలు కాలేదని, కేవలం మాటలకే పరిమితమైనట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన సంక్షేమ పథలను ఆపివేసి ఆరు గ్యారెంటీలు ప్రజలకు మేలు చేస్తాయని మాయమాటలు చెబుతున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఈ ఆరు గ్యారెంటీ పథకాలు అమలవుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. పార్టీలో ఎంపీ పదవిని అనుభవించి ఇతర పార్టీలకు వారి స్వలాభం పార్టీలు మార్చిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. నేటి నుంచే కంకణ బద్ధులై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత బలపరిచిన అభ్యర్థి మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్‌కి ఓటు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపిం



చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి మధ్య వర్తి లేకుండా పేదలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి , అనేకమైన సంక్షేమ పథకాలతో ఆదుకున్నారన్నారు. ఎన్నికల ప్రచా రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం వచ్చే విధంగా కృషి చేస్తామని మాయ మాటలు చెప్పారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రైతులకు డిసెంబర్ 9వ తేదీ నాడే రుణమాఫీ చేస్తానని చెప్పినప్పటికి వంద రోజులైన చేయలేదన్నారు. బీజేపీ నాయకుడు గతంలో మన పార్టీలో పదవి అనుభవించి నేడు మతతత్వ పార్టీ బీజేపీలో చేరి మోడీకి జై జైలు కొడుతున్నారన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ నేను నడిగడ్డ వాసిని.. బహుజన బిడ్డని.. బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నేను బహుజన సమాజ్ పార్టీతో పొత్తులో బీఆర్ఎస్ పార్టీలో పోటీ చేద్దామనుకున్నా. కేంద్ర బీజేపీ కుట్రలతో పొత్తు సాధ్యం కాలేదని, కేసీఆర్‌కు మాట ఇచ్చినందుకు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. నేను పాలమూరు బిడ్డనని సీఎం చెప్పుకుంటున్నారని, పాలమూరు అభివృద్ధికి ఏనా డైనా కృషి చేశావా అని ప్రశ్నించారు. పాలమూరు గడ్డలో పుట్టిన ప్రతి ఒక్కరూ పాలమూరు బిడ్డలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మే 13న జరిగే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు , ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, %ూాజూ% చైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, దౌలు, వైస్ లు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, వీరన్న, దామోదర్, గద్వాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు, గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు రాముడు, డీ ఆర్ విజయ్, ఉరుకుంద రామకృష్ణారెడ్డి, వెంకటన్న, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, రమేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, కోడిగుడ్ల సలాం, బాసు హనుమంతు నాయుడు, చక్రధర్ రావు, సతీష్, షకుర్, రామకృష్ణ శెట్టి, రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,డివై రామన్న, భగీరథ వంశీ, చక్రధర్ రెడ్డి, మోనేష్ మారోజు, హనుమంతు, వెంకటన్న గౌడ్, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటటౌన్‌లో..



ఊట్కూర్‌లో..

పౌర హక్కులపై అవగాహన

నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత, వినియోగించే విదానం ల గురించి,పోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టం చట్టాలను అమలు చేయు విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఊట్కూర్ : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) ను ఆదివారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలో నిర్వహించారు . ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాల్లో అసమానతలు, అంటరానితనాన్ని, కులవివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీలను చైతన్య పరిచేందుకు, వారిని అభివృద్ధి పథకంలో నడిపించేందుకు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో గ్రామాల్లో పౌరహక్కుల రక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత , వినియోగించే విధానం బీఓఏ ,(పోక్సో చట్టం), పీసీఆర్ (హక్కుల రక్షణ చట్టం) తదితర చట్టాల అమలు చేయు విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంకా కుల వివక్ష, అంటరానితనం దళితుల భూవివాదాలు మహి ళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేర మన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం దేవదారి కుంట గ్రామ పార్టీ యువ నాయకులు హరి రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, స్థానిక నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఏఎస్ఐ, పోలీసులు ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదనిచ, వాట్సాప్, ఫేస్బుక్ లలో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ రుణ ఆప్స్ నుంచి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడంతో వాళ్ల పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోతున్నట్లు పేర్కొన్నారు. అలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల నుంచి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని , గంజాయి, డ్రగ్స్ , మద్యం, ధూమపానం తదితర వాటిని వాడటం వలన మానసిక , శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు అయితే చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుందని,అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవ ర్చుకోవాలని అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ శివ, మహిళా కానిస్టేబుల్ సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.